RNI NO : TELTEL/2023/86487

క్విక్ టుడే

QUICK TODAY

శనివారం 15 మార్చి 2025

quicktodaynews.com

ఘనంగా కుక్కల రాజు ముదిరాజ్

జన్మదిన వేడుకలు

మేడిపల్లి, మార్చి 14(క్విక్ టుడే న్యూస్):

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని దేవేందర్ నగర్ కాలనీ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు,శ్రీ వైష్ణవి ఆసోసియేషన్ అధ్యక్షుడు కుక్కల రాజు ముదిరాజ్ జన్మదిన వేడుకలు ఆయన నివాసంలో ఘనంగా జరిగాయి.ఈ వేడుకలకు ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి బిక్షపతి ఆధ్వర్యంలో ముదిరాజ్ సంఘం కమిటీ సభ్యులు కలిసి రాజు ముదిరాజ్ కు పుష్పగుచ్చం అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించి,కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు,శ్రీ వైష్ణవి ఆసోసియేషన్ కమిటీ సభ్యులు మరాటి మత్స్యగిరి, కుక్కల స్వామి, వెంకటేష్, రాజు యాదవ్, సాయికిరణ్, రాజు, చందు, కిట్టు, అనిల్, వాసు, రాము, అఖిల్, ఓంకార్, ప్రణయ్, నవీన్, ప్రవీణ్, సాయి చరణ్, యశ్వంత్, మధు, కిరణ్, బాలు, లక్ష్మి ప్రసాద్, రాము, కుమార్, రమేష్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను

ఆక్రమిస్తే కఠిన చర్యలు

మేడిపల్లి తహసీల్దార్ హసీనా

రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాకేష్ ఫిర్యాదుతో ఖిదులకు అటంకం కల్గించిన ఇద్దరిపై కేసులు

మేడిపల్లి, మార్చి14 (క్విక్ టుడే న్యూస్):

ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ హసీనా అన్నారు.మేడిపల్లి మండలం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సర్వే నంబర్ 63/28 నుండి 63/39 వరకు గల ప్రభుత్వ భూమిని అక్రమించి ఇంటి నిర్మాణం చేశారు. ప్రభుత్వ భూమిని అక్రమణపై ఫిర్యాదుతో తహసీల్దార్ ఆదేశాల మేరకు శుక్రవారం ఆర్ఐ రాకేష్ పరిశీలించి ఇంటిని కూల్చివేశారు.దీంతో అక్రమదారులైన రవికుమార్,సుప్ర జెనీవీకి అడ్డు వచ్చి దుర్భాషలాడుతూ ఆర్ఐ,రెవెన్యూ సిబ్బందిని అడ్డగించారు.దీంతో తహసీల్దార్ ఆదేశాల మేరకు రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఫిర్యాదు మేరకు ఇరువురిపై కేసు నమోదు చేశామని మేడిపల్లి ఇన్స్పెక్టర్ గొవింద్ రెడ్డి తెలిపారు.ఈ మేరకు తహసీల్దార్ హసీనా మాట్లాడుతూ అక్రమంగా ప్రభుత్వ స్థలాలు కబ్జాలు పాల్పడితే ఉపేక్షించమన్నారు. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు పీడీ యాక్ట్ కూడా నమోదు చేస్తామని హెచ్చరించారు.దళారులను నమ్మి ప్రభుత్వ భూముల్లో స్థలాలు కొనవద్దని తెలిపారు.

శాంతి వనం రన్నర్స్ ఆధ్వర్యంలో

ఘనంగా హోలీ వేడుకలు

మేడిపల్లి, మార్చి 14 (క్విక్ టుడే న్యూస్):

హోలీ పండుగ పురస్కరించుకొని బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లోని చెంగిచెర్ల శాంతివనం పార్కులో శాంతివనం రన్నర్స్ ఆధ్వర్యంలో హోలీ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శాంతివనం రన్నర్స్ సభ్యులు రంగులు చల్లుతూ ఒకరికి ఒకరు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంద్రధనస్సులోని ఏడు రంగుల లాగా మన జీవితం కూడా సుఖసంతోషాలతో,ఆరోగ్య ఐశ్వర్యాలతో రంగుల మయమైన హోలీ పండుగలా ఉండాలని కోరుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో శాంతివనం రన్నర్స్ సభ్యులు పాల్గొన్నారు.

శ్రీవారిని దర్శించుకున్న

మంత్రి కొల్లు రవీంద్ర

తిరుమల, మార్చి14 (క్విక్ టుడే న్యూస్):

ప్రభుత్వానికి శ్రీవారి ఆశీస్సులు ఉండాలని ఏపీ మంత్రి కొల్లు రవీంద్ర ఆకాంక్షించారు. శుక్రవారం ఏపీఓ ప్రారంభ దినం దర్శన సమయంలో ఆయన తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. తితిదే అధికారులు ఆయనకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు ఆయనకు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. అమరావతిలో శ్రీనివాస కల్యాణం పెద్దఎత్తున నిర్వహిస్తున్నామని మంత్రి రవీంద్ర తెలిపారు.

దక్షిణ ఇస్తే ఆశీర్వచనం..

లేదంటే శర గోపం

మునగపాక రెవెన్యూ ఆఫీసులో శేషనాథుడి లీలలు

విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో (క్విక్ టుడే న్యూస్):

అనకాపల్లి జిల్లా మునగపాక మండల పరిధిలో ప్రభుత్వ భూములు అడ్డు అదువు లేకుండా అన్యాక్రాంతం అయిపోతున్నాయి. జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు లు చేసిన ఎంక్వయిరీ ములుగులో దక్షిణ అందుకున్న అధికారులు నీరుగారుస్తున్నారు అన్న విమర్శలను వస్తున్నాయి. మునగపాక రెవెన్యూ కార్యాలయంలో ముడుపుల కృష్ణ లీలలు అధికారులకు అంతుపట్టడం లేదు. మురళి చెప్పిందే వేదం దక్షిణ ఇస్తే చాలు క్షణాలలో ఫైలు ప్రత్యక్షం, లేకుంటే గుంజీలు తీయించినంత పని చేస్తుంటాడు. దేవుడు కరుణించాలంటే హూజూర్ ప్రసంగం చేసుకోవాలి అన్న చందంగా తయారైంది కార్యాలయ పరిస్థితి. కార్యాలయానికి అర్జీలు పెట్టుకుని చెప్పులు అరిగేలా తిరిగే కంటే, చెప్పుల రేటుకు సరిపడా ముడుపులు అందిస్తే పని అయిపోతుందని ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. గతంలో వాస్తు ప్రకారం ఏదైనా వీధి శూల ఉంటే చిన్న గణపతి విగ్రహం పెట్టి నిర్మాణం చేపట్టేవాళ్ళు. కానీ ప్రస్తుతం అటువంటి వాటితో పనిలేదు ఎమ్మార్వో కార్యాలయంలో మురళీ నాథుడు కి ముడుపులు చెల్లిస్తే చాలు అధికారి దోషం తగలకుండా ఆ శ్రీకృష్ణ నాథుడే చూసుకుంటాడు అన్న నమ్మకం ప్రస్తుతం ఏర్పడింది. ఏమి ఎరగనట్లు ఉంటాడు అన్నీ తెలుసుకొని ఏదో ఒక మెలిక పెడుతూ ఉంటాడు అని విమర్శలు బాహాటంగా వినిపిస్తున్నాయి. అధికారుల కంటే ములుగినాథుడే బెటర్ అనుకుంటూ స్థానిక చోటామోటా పొలిటికల్ లీడర్లు ప్రజాప్రతినిధులు గల్లీ నాయకులు కూడా మురళి నాథుడు నీడ ను అనుసరిస్తున్నారు. గత ప్రభుత్వం అనుభవం, ప్రస్తుత ప్రభుత్వం పరిపాలనలో మెలకువలతో, అధికారుల పద్ద నల్లేరు బండి లాగా నడక సాగిస్తున్నాడు. పేరుకి ఉద్యోగం చిన్నది అనుకుంటే పొరపాటే.

స్థందన కార్యక్రమంలో పెట్టుకున్న అర్జీలకు సంబంధించిన ఫిర్యాదుల ఫైళ్ళు దాని యొక్క పత్యుత్తర ఫైళ్ళు ఆఫీస్ లోనే ఉంటాయి కానీ కనిపించవు. ప్రభుత్వ భూములపై ఫిర్యాదు ఆధారంగా ఫీల్డ్ పీదకు మీదకు వెళ్లిన అధికారులకు కూడా ఈ శేష నాథుడే ఉపశాంతి కలిగిస్తూ ఉంటాడని విమర్శలు వినవస్తున్నాయి. దాని కారణంగానే అక్రమ ఆక్రమాలలో పెరిగిపోయాయి. ఇటువంటి వివాదాలకు సంబంధించిన మధ్యవర్తి సెటిల్మెంట్లు ఎవరికి కనిపించకుండా మేహాలలోనే జరుగుతాయని విమర్శలు ఉన్నాయి. ప్రభుత్వ భూమి కి సంబంధించిన సెటిల్మెంట్ ల్యాండ్ రికార్డులను, 10-(1) అడంగలను, విలేజ్ రెవెన్యూ గ్రామ లెక్కల అడంగలను, ఎస్ఎఫ్17 రిజిస్టర్ ఫైల్స్ ను అధికారుల ద్వారా తనకు అనుకూలమైన వారికి మార్పులు చేర్పులు చేస్తుంటాడని విమర్శలు వస్తున్నాయి. పైకి మాత్రం ధర్మాత్ముడిలా చర్చిలకు మసీదులకు గుడులకు గోపురాలకు అన్నదానాలకు దానం చేసే మంచి లక్షణాలు ఉన్నాయి. పల్లపు ఆనందపురం కూడలి సమీపంలో అక్రమంగా జరుగుతున్నట్టు ఫోన్ కాల్ ద్వారా సమాచారం అందుకున్న రెవెన్యూ యంత్రాంగం హుటాహుటిన సర్వే నెంబర్ 64లో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసారు. కానీ రాత్రికి రాత్రే బోర్డు మాయమైపోయింది.సర్వేనెంబర్ 64 -1 లోరెవెన్యూఅధికారులు కనుసన్నల్లోనే స్టాట్ నిర్మాణం సర్వే నంబరు 67-23లో రేకుల షెడ్ నిర్మాణం కొనసాగింది.గెడ్డలు, వాగులు, చెరువులు, కొండలు, గుట్టలు తదితర ప్రభుత్వ ఆస్తులను నాయకులు దర్జాగా ఆక్రమించి జరిగిన విక్రయాలు మెనక మురళి నాథుడు నీద ఉండని ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు. వైసీపీ ప్రభుత్వంలో రిమోట్ లాగా వ్యవహరించిన ప్రభుత్వ వ్యవస్థలను ప్రక్షాళన చేస్తామని కూటమి నేతలు చేసిన విమర్శలు నీటిమీద రాతల్లాగా మారిపోయాయి.కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి రెండొమ్మిది మాసాలు పూర్తి అయిన పృటికీ ,పల్లపు ఆనందపురం మేజర్ పంచాయతీలో మాత్రం అక్రమాలు రెట్టింపయ్యాయి. ఇలా చెప్పుకుంటూ పోతే మండల కేంద్రమైన లోని కుమారపురం గ్రామ రెవెన్యూ సర్వే నెంబరు 127 మునిబంద చెరువు కు అక్రమణలకు సంబంధించిన నాయకులు కాటమరాయుడు కందువా బాగా ప్రాబల్యం పెంచుకుంటూ, ఆపేది ఎవరూరా అంటూ అక్రమాలకు అండగా నిలుస్తున్నాడు అన్న విమర్శలు ఆ పార్టీ వారే చెప్తున్నారు.జరుగుతున్న అరాచకాలకు పెరుగుతున్న అక్రమాలకు అధికారులు నాయకులు అడ్డుకట్ట వెయ్యకపోతే, భవిష్యత్తులో భారీ మూల్యం చెల్లించక తప్పదని ప్రజలు అంటున్నారు.

పరవాడలో పడకేసిన సమస్యలు

పట్టించుకోని పంచాయతీ అధికారులు

విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో (క్విక్ టుడే న్యూస్):

పరవాడ మండల కేంద్రమైన మేజర్ పంచాయతీలో సమస్యలు పెరుగుతున్నా పరిష్కారం జరగట్లేదు అని ప్రజలు ఆరోపిస్తున్నారు గ్రామ సెక్రటరీ చేస్తున్న బాగోతాలకు ప్రజా ప్రతినిధులు కూడా వత్తాసు పలుకుతున్నారు గ్రామ అభివృద్ధిని సక్రమంగా పనిచేయడం లేదని అభివృద్ధి పేరిట ఏమి పట్టినట్టుగా చూస్తున్నారనిప్రజలు ఆరోపిస్తున్నారు. పంచాయతీ నిధులన్నీ పందికొక్కుల దోచుకొని తింటున్నారు. గ్రామాల్లో ఎన్నెన్నో సమస్యలు మురికి కాలువలు తీయకపోవడం అలాగే తాగే మంచినీరు ట్యాంకులో సూక్ష్మజీవుల టాప్ డ్రాగా వస్తున్నాయనే ఆరోపనలు వినవస్తున్నాయి ప్రజలు తాగే మంచినీట్ల ట్యాంకు ఎప్పుడు పరిశుభ్రంగా ఉంచట్లేదు కనీసం ట్యాంకులో ప్రభుత్వం నుంచి వచ్చిన బీచింగ పౌడర్. కూడా కలపట్లేదు. బ్లీచింగ్ పౌడర్ మాత్రం ఎప్పుడు చూసినా మండల పంచాయతీ పరిగణంలో ఉండట్లేదు. అసలు ఏమైపోతుందో అర్థం కావట్లేదు. ఎవరైనా అధికారులు వీఐపీలు వస్తే మాత్రం తెల్లవున్నం మాత్రమే రోడ్డ మీద జల్లుతున్నారు. పంచాయతీ ఆఫీస్ గ్రామ సెక్రెటరీ ఆఫీస్ కి కాలాల్లో తిరిగిన కనబడట్లేదు శ్రీవారు మొక్కుబడిగా ఆఫీసుకి తన ఇష్టం వచ్చినట్టుగా రావడం వెళ్ళడం వంటివి చేస్తున్న సెక్రటరీ. కనీసం ప్రజల సమస్యలు తెలుసుకోవడం కూడా ఈయనకి చాలా ఇబ్బంది. వారి యొక్క సమస్యలు ఏమిటని కూడా పట్టించుకోలేదు. గ్రామంలో దోమలుపవర్ తంగాపెరిగిపోతున్నా యి. కనీసం దోమలు మందు పొగ వదలట్లేదు. గ్రామపంచాయతీ గ్రామ సెక్రెటరీ ఆఫీస్ కి ఏదైనా సమస్య గాని ఫిర్యాదులు గాని చేయడానికి సెక్రెటరీ ఆఫీస్ కి వెళ్తే, ఫిర్యాదుదారులు పట్ట అసభ్యంగా మాట్లాడం. తుంటరి చెప్పలు చేస్తున్న గ్రామ సెక్రెటరీ. ఇకపోతే మండ లఎంపీడీపోలుల నుంచి పంచాయతీకి వచ్చిన ప్రభుత్వం

నుంచి వచ్చిన నిధులన్నీ మొత్తం మండల అభివృద్ధి జీవ అధికారి జేబులో వేసుకుంటున్నారనీ వినవస్తున్నాయి ఒకపక్క ఎన్ ఆర్ జి ఎన్ చెరువు పనులు నిమిత్తం వచ్చిన నిధులు మరోపక్క గ్రామ అభివృద్ధి కోసం వచ్చిన నిధులు వన్నితఈయనజేబులోకినింపేసుకుంటున్నారని బాహాటంగా అనుకుంటున్నారు . భవనాలకు పరిమిషను లేకపోయినా వారి దగ్గర ముడుపులు తీసుకొని పర్మిషన్ ఇచ్చామని కట్టు కథలు అల్లుతున్నారని భవననిర్మాణకులు ఇష్టసా సారంగా భద్రత లేకుండా భవనాలు నిర్మిస్తున్న నరే కనీసం పట్టించు కోలేని పరవాడ ఎంపీడీవో. ఈయన ఆఫీస్ కి మాత్రం ఏదో తన సొంత ఇల్లు లాగా. మధ్యాహ్నం రెండు గంటలకి ఆఫీసులో క్యాబిన్లో కూర్చుంటారు. ఎంపీడీవో స్టాఫ్ మాత్రం. ఈయన ఎలా చెప్తే అలాగే చేస్తారు. ఇక్కడ నేనే మంత్రి నేనే రాజు సినిమాను తలపించేలా నా ఆఫీస్ క్యాబిన్లో నేనే సిగరెట్ కాలుస్తాను నన్ను ఎవడ్రా ఆపేది అంటున్న మండల డెవలప్మెంట్ అధికారి ప్రజాసమస్యలఫిర్యాదులు కూడా పట్టించుకోవడంలేదని గగ్గోలు పెడుతున్నారు. మండల కేంద్రమైన సచివాలయం సౌకరలదీ కూడా ఇదే దుస్థితి. ఇష్టం వచ్చినట్టు రావడం ఇష్టం వచ్చినట్టు వెళ్లిపోవడం ఆఫీస్ సమస్యలు పక్కన పెట్టేసి.ఇది సొంత సమస్యలు కోసం అన్నేషిస్తుంటారు గత వైసీపీ ప్రభుత్వంలో మాత్రం సచివాలయం స్టాపు సరిగ్గా లైన ప్రకారం ఉద్యోగం చేసేవారు. మరి కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత. సచివాలయం స్టాప్ కు మాత్రం ఏనే లేకుండా పోయింది. హాయిగా హ్యాపీగా సచివాలయంలో ప్యాన్లు ఏసీలు వేసుకొని.ఫోన్లోగేమ్స్,ఆడుతు న్నారులాగే కొంతమందినిప్రభా తున్నారు కూడా. వీరి ఫీల్డ్ ఆఫీసర్ కూడా ఇదే తంతు. పంచాయతీ ప్రజా ప్రతినిధి ఆ సమస్యలను ఈ సమస్యలని గ్రామ సమస్యలన్నీ ఏదో ఒక ప్రభుత్వం ఆదాయం కొల్లగొట్టి. తన సొంత ఖర్చులకిఅయోగించుకొని. పనికిరానిపోట. రోడ్డు వేయడం. అలాగే తన సొంత మనుషులకి షాపులు కట్టించడం.అంగన్వాడీలో ఉద్యోగాలు ఇప్పించడం. వంటివి చేస్తున్న గ్రామ ప్రజా ప్రతినిధి. గ్రామ సమస్యలు పట్టించు కోవడం మానేసి. పంచాయతీనిధులపైబారా అలాంటి పది బకాసురుల్లాగా బాగానే సంపాదించుకుంటున్నా గ్రామ ప్రజా ప్రతినిధి. కనీసం రోడ్డు నిర్మాణాలకు. అంచనా విలువ కూడా వేయడం లేదు. ఎక్కడ దొరికిపోతామని. ఆలోచించిన గ్రామ ప్రజా ప్రతినిధి. మండల ఎంపీటీసీ. ఇందులో పూర్తిగా భాగం పంచుకున్న మొత్తం మండల ఇదే అధికారులు తీరు చివరకు మండల ప్రజలు మండల ప్రజలకు అర్థమైన విషయం ఏమనగా సాధు సాధు రాసుకుంటే బూడిద రాలినట్టు అందరూ దొంగలే.

400 ఎకరాల భూమిని వేలంపాట వేస్తే ఖబడ్దార్ : ఆర్. కృష్ణయ్య

హైదరాబాద్, మార్చి14 (క్విక్ టుడే న్యూస్):

గచ్చిబౌలిలోని యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో ఉన్న 400 ఎకరాల భూమిని వేలంపాట వేస్తే ఖబడ్దార్ అని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు, ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆల్ ఇండియా ఓబీసీ ఫెడరేషన్ ఆసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు జి.కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో వివిధ విద్యార్థుల సంఘాలతో శుక్రవారం కాచిగూడలోని అభినందన హోటల్లో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్.కృష్ణయ్య హాజరై మాట్లాడుతూ..ప్రజల ఆస్తులను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో అమ్మరాదని, వేలంపాటలో పాల్గొని భూములు కొనుగోలు చేయరాదని, కొన్నవారు తిరిగి వారి దగ్గర నుండి స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలను నెరవేర్చడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ఆరోపించారు.ప్రభుత్వ వేలం భూముల వేలం పాటలలో ఎవరు పాల్గొనరాదని విజ్ఞప్తి చేశారు.ఒకవేళ వేలంలో పాల్గొని భూములను కొనుగోలు చేస్తే, వారి దగ్గర నుండి విద్యార్థి సంఘాలతో కలిసి స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వం వాగ్దానం చేసిన 2,324.05 ఎకరాలను హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి బదిలీ చేయాలని సూచించారు. రాష్ట్రంలో 295 గురుకుల హాస్టల్స్ ఉన్నాయని, వాటిలో ఒక్కటి కూడా సొంత భవనం లేదని, వెంటనే సొంత భవనాలను నిర్మించి ప్రభుత్వ నిజాయితీని చాటుకోవాలని డిమాండ్ చేశారు. భూముల విషయంపై రాష్ట్రపతి, ప్రధాన మంత్రికి త్వరలో ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. భావితరాల కోసం ప్రభుత్వం కోరారు. ఈ కార్యక్రమంలో కోలా జనార్దన్, మురళీకృష్ణ యాదవ్, శివ కుమార్ యాదవ్, డి.అభినీష్, నందగోపాల్, ఉదయ్ నేత, రాజు నేత, మణికంఠ, రవి యాదవ్, బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు.